ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 15-09-2026 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పరిశోధన, అభివృద్ధి సంస్థలు, పరిశ్రమల మధ్య నిరంతర సహకారంతోనే రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధ్యమవుతుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

2. యమునా నది పునరుజ్జీవనం కోసం ఆరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో కిషౌ డ్యామ్ ప్రాజెక్ట్ ఒప్పందంపై సంతకాలు చేశారు.

3. జీవితంలో ముందడుగు వేయడానికి విద్య అత్యుత్తమ మార్గమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

4. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఈరోజు జరిగే రెండో టి20 అంతర్జాతీయ మ్యాచ్‌లో భారతజట్టు, ఆఫ్ఘనిస్తాన్‌తో తలపడనుంది.

**EVE RAJANTH- VIMARSH**

రక్షణ దళాలు - పరిశోధన, అభివృద్ధి సంస్థలు, పరిశ్రమల మధ్య నిరంతర సహకారంతోనే రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధ్యమవుతుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని త్వరగా స్వీకరించడానికి, భారతదేశ రక్షణ తయారీ వ్యవస్థను బలోపేతం చేయడానికి విస్తృతమైన చర్చలు, సంయుక్త అభివృద్ధి, ఉత్పత్తి అవసరమని అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ... క్షిపణుల నుండి రాడార్ల వరకు, యుద్ధ విమానాల నుండి జల అంతర్గాముల వరకు, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సిస్టమ్‌ల నుండి

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వరకు ప్రతి రంగంలో డిఆర్‌డిఓ తన సామర్థ్యాలను నిరూపించుకుందని చెప్పారు.

బైట్ ... రాజ్ నాథ్ సింగ్, రక్షణ మంత్రి

గత కొన్నేళ్లుగా రక్షణ రంగంలో వినూత్న సంస్కరణలు వచ్చాయని, అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నామని మంత్రి తెలిపారు. రక్షణ రంగంలో భారత్ దిగుమతులపై ఆధారపడకుండా, స్వయంసమృద్ధి వైపు అడుగులు వేసేందు పలు చర్యలు తీసుకున్నామని తెలిపారు.

NSD

**SHAH - KISHAU DAM PROJECT**

యమునా నది పునరుజ్జీవనం కోసం ఉత్తర్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, ఢిల్లీ రాష్ట్రాల ముఖ్యమంత్రులు న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో కిషౌ బహుళార్ధసాధక డ్యామ్ ప్రాజెక్ట్ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ప్రాజెక్ట్ ను కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్ట్ గా ప్రకటించిందని, ఈ ప్రాజెక్టుని పూర్తి చేయడానికి అయ్యే ఖర్చులో దాదాపు 90 శాతం నిధులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని, మిగిలిన 10 శాతం వ్యయాన్ని సంబంధిత ఆరు రాష్ట్రాలు పంచుకుంటాయని అమిత్ షా తెలిపారు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి యమునా నదిని శుభ్రపరిచేందుకు నిరంతరం పనులు జరుగుతున్నాయని చెప్పారు. నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయినప్పటి నుంచి పరిష్కారానికి నోచుకున్న పదో నీటి వివాదం ఇది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్, హోంశాఖ కార్యదర్శి, జలవనరుల శాఖ కార్యదర్శి, సంబంధిత రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

NSD

**REV ENGINEERS DAY**

భారతదేశపు గొప్ప ఇంజనీర్లలో ఒకరైన భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఈరోజు జాతీయ ఇంజనీర్స్ డే జరుపుకుంటున్నారు. దేశాభివృద్ధిలో ఇంజనీర్ల పాత్రను గౌరవిస్తూ, విశ్వేశ్వరయ్య సేవలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 15న ఈ రోజును నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోదీ

మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు నివాళులర్పించారు. విశ్వేశ్వరయ్య భావి తరాలకు స్ఫూర్తినిచ్చే అద్భుతమైన జాతి నిర్మాత అని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ... విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ రంగంలో ఒక అద్భుత ప్రతిభావంతుడని, మెరుగైన భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తున్న ఇంజనీర్లందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

NSD

**JAISHANKAR- BOTSWANA**

హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల చికిత్స కోసం బోట్స్వానా ప్రజారోగ్య వ్యవస్థకు మద్దతుగా భారత్ ఈరోజు 10 టన్నుల యాంటీ-రెట్రోవైరల్ మందులను పంపింది. గ్లోబల్ సౌత్ భాగస్వామ్య దేశాలతో ఆరోగ్య రంగానికి సంబంధించి సహకారాన్ని మరింత బలోపేతం చేయడానికి భారతదేశం కట్టుబడి ఉందనడానికి ఈ చర్య నిదర్శనమని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.

NSD

**CHENNAI- FINANCE MINISTER**

జీవితంలో ముందడుగు వేయడానికి విద్య అత్యుత్తమ మార్గమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం అనిశ్చితి వాతావరణం నెలకొందని, అనేక యుద్ధ పరిస్థితుల వల్ల ఆర్థిక పరిస్థితులు అస్థిరంగా కనిపిస్తున్నాయని చెప్పారు. అయితే, భారత ఆర్థిక వ్యవస్థ 7.8 శాతం వృద్ధితో స్థిరంగా, బలంగా పురోగమిస్తోందని పేర్కొన్నారు. అనేక అంతర్జాతీయ పెట్టుబడులకు వేదికగా నిలిచిన తమిళనాడు దేశ ఆర్థిక వ్యవస్థకు గణనీయంగా తోడ్పడుతోందని తెలిపారు. నేటి పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా AI శిక్షణ కేంద్రాలలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సీతారామన్ విద్యార్థులకు సూచించారు.

NSD

**MEA- BRIEFING**

న్యూఢిల్లీలో జరిగిన 18వ బ్రిక్స్ సదస్సు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య జరిగిన సమావేశంలో పలు కీలక అంశాలు చర్చకు వచ్చినట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ... భారత ఆందోళనలను మోదీ ప్రస్తావించారని తెలిపారు. పరస్పర

గౌరవం, ప్రయోజనాలు, సున్నితత్వం అనే మూడు సూత్రాల ఆధారంగా సంబంధాలు ఉండాలని అన్నారు.

బైట్ ... రణధీర్ జైస్వాల్

ఒమన్ తీరంలో 'ఎమ్‌టి ఎల్ గయా' అనే వాణిజ్య నౌకపై జరిగిన దాడి గురించి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ... వాణిజ్య నౌకలు, నావికులు, పౌరులు, పౌర మౌలిక సదుపాయాలపై దాడులు చేయడం భారత్‌కు అంగీకారం కాదని అన్నారు. అంతర్జాతీయ జలమార్గాల గుండా వాణిజ్య రవాణా, సురక్షితమైన నౌకాయానాన్ని పునరుద్ధరించాలని భారత్ విజ్ఞప్తి చేసింది. పనామా పతాకంతో ప్రయాణిస్తున్న ఈ నౌకలో 14 మంది భారతీయ సిబ్బంది ఉన్నారని, వారిలో 13 మందిని రక్షించగా ఒకరు గల్లంతయ్యారని చెప్పారు.

NSD

**DEF-INDIA US**

భారత్, అమెరికా దేశాల మధ్య 22వ ఎడిషన్ సంయుక్త సైనిక విన్యాసాలు యుద్ధ్ అభ్యాస్ - ఉత్తరాఖండ్‌లోని ఔలీ, రాజస్థాన్‌లోని మహాజన్ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ లలో ఒకేసారి ప్రారంభమయ్యాయి. పర్వత ప్రాంతాలలో ఇన్‌ఫాంట్రీ ఆపరేషన్లకు ప్రాధాన్యతనిస్తూ, సమగ్ర యుద్ధ గ్రూప్‌ల నిర్వహణ ద్వారా ఇరు దేశాల సైనిక సామర్థ్యాన్ని పెంచడమే ఈ విన్యాసాల ముఖ్య ఉద్దేశ్యం. ఈ విన్యాసాలలో నిఘా కోసం డ్రోన్లు, స్వయంప్రతిపత్తి వ్యవస్థలను ఉపయోగించడంతో పాటు ఆధునిక ఆయుధ సంపత్తిని ప్రదర్శిస్తారు.

NSD

**AUSTRALIAN ENVOY-INDIA**

ప్రపంచ వేదికపై భారత్ వహిస్తున్న కీలక పాత్రను భారతదేశంలో ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ కొనియాడారు. భారత్ వేదికగా జరిగిన బ్రిక్స్ సదస్సు గురించి ఒక వార్తా సంస్థతో మాట్లాడుతూ ఆయన... క్వాడ్ కూటమిలో పెరుగుతున్న ప్రాధాన్యతను ప్రముఖంగా ప్రస్తావించారు. అదే విధంగా వ్యవసాయం, సాంకేతికత, ఆరోగ్య సంరక్షణ రంగాలలో భారత్-ఆస్ట్రేలియా భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసుకునే అవకాశాలను వివరించారు.

NSD

**DAY CRICKET**

ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగే రెండో టి20 అంతర్జాతీయ మ్యాచ్‌లో భారతజట్టు, ఆఫ్ఘనిస్తాన్‌తో తలపడనుంది. మ్యాచ్ ఈ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. తొలి మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించిన భారత్, మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఉంది. ఈ సిరీస్‌లోని మూడవది, చివరి మ్యాచ్ గురువారం ఇదే మైదానంలో జరుగుతుంది.

NSD

**IMD**

హర్యానా, పంజాబ్, తమిళనాడు, ఢిల్లీ, కచ్, కర్ణాటక, పుదుచ్చేరి, కేరళ, పశ్చిమ బెంగాల్, సిక్కిం, అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ రాష్ట్రాల్లో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. రాబోయే రెండు మూడు రోజుల పాటు అండమాన్ నికోబార్ దీవులు, బీహార్, జమ్మూ కాశ్మీర్, లడఖ్, జార్ఖండ్, ఒడిశా, రాజస్థాన్‌లలో ఈదురు గాలులు, మెరుపులతో కూడిన ఉరుములతో కూడిన వర్షాలు పడతాయని తెలిపింది. గురువారం వరకు ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, లక్షద్వీప్, మధ్యప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో కూడా ఇటువంటి పరిస్థితులే కొనసాగే అవకాశం ఉందని పేర్కొంది.

NSD

**JITENDRA SINGH-SPROUT FACILITY**

బయో E3 విధానంతో భారతదేశం మొక్కలు, మానవ బయోటెక్నాలజీ రంగాలలో గొప్ప పురోగతి సాధిస్తోందని కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. న్యూఢిల్లీలో BRIC-నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ జీనోమ్ రీసెర్చ్'లో మంత్రి స్ప్రౌట్ సదుపాయాన్ని ప్రారంభించారు. ఆధునిక బయోటెక్నాలజీని రైతులకు ఉపయోగపడే సాంకేతికతలుగా మార్చి, వ్యవసాయ సవాళ్లను పరిష్కరించాలని పిలుపునిచ్చారు.

NSD

**BISHAL EP-1 15.09.2026**

**EVE RAJANTH- VIMARSH**